# గుడ్ బై

నాకు సమస్త విద్యలూ వొచ్చునని అందరి విశ్వాసం. కాని నాకు ఇంగ్లీషుముక్క వొక్కటైనా రాదు ఈ ముక్క చదివే సరికి నా భక్తులకి నామీద భక్తి తగ్గిపోతుందని నేను ఎరుగుదును. కాని తెలిసినా ఫరవాలేదనే నమ్మకంతో ఇలా ప్రకటిస్తున్నాను. ఇన్నాళ్లూ మీ అందరిమధ్యా మీకు తెలీకుండా వుండి, తీరా వెళ్ళేటప్పుడైనా గుడ్ బై చెప్పకుండా వెళ్ళడం న్యాయం కాగుగదా!

నాకు ఇంగ్లీషురాదని ఇదివరకే చెప్పాను. ఎన్నున్నా అది లేకపోవడం నాకో తీరని లోపంగా తోచింది. అంచేత వొకనాడు మా నాన్నగారి దగ్గరికి వెళ్ళి పక్కన్నే కూర్చున్నా. ఒకచేత్తో కొబ్బరిముక్కలు నములుతూ, రెండో చేత్తో త్రిశూలం పట్టుకొని వీపు గోక్కుంటున్నాడు మా తండ్రి. నా అలికిడి విని నావైపు ప్రసాద మేదురంగా చూచి "యేమిరా అబ్బాయ్ విశేషాలూ? అని మందహాసం చేశాడు. ఆయన ఎప్పుడూ ప్రసన్నంగానే వుంటాడు. కోపం రానే రాదు; వొస్తే పోనేపోదు.

నేను తలవంచి "నాన్నా, నాకు యింగ్లీషు నేర్చుకోవాలని వుంది"అన్నాను. ఆయన ఏమనుకుంటాడో అని కాస్త భయపడ్డాను. అలా జరగలా. త్రిశూలం అవతల పెటి నావీపు నిమురుతూ "ఓ! అలాగే! కాని వొకసందేహం వుంది నీవు చదవాలంటె భారత దేశంలోనే వీలు. ఇతర దేశాల్లో నిన్నెవ్వరూ ఎరగరు. చూస్తే భారతదేశం స్థితి చాలా క్లిష్టంగావుంది. ఇంక పదేళ్ళల్లో దానికి స్వాతంత్ర్యం వొచ్చేస్తుంద. వాతావరణం మారవొచ్చు. అప్పుడు నీ చదువుకు చాలా అనుకూలంగా వుంటుంది," అన్నాడు.

నాకు సందేహం ఏర్పడ్డది. "బ్రిటిషు వాళ్ళు వాళ్ళదేశానికి వెళ్ళిపోయి భారతానికి స్వాతంత్ర్యంవొస్తే మరి యింగ్లీషుకు భారతంలో చోటెక్కడ?" అని ప్రశ్నించా. దానికి మా నాయన అదోవిధంగా మందహాసం చేసి 'పరవాలేదు. భారతంలో ఇంగ్లీషుకి అనన్య భక్తులున్నారు. అంచాత నీవు భయపడవలసిన పనిలేదు. కాస్తవోపికపట్టు,' అన్నాడు. నేను మరి మాట్లాడలేదు.

నేను భారతదేశానికి నిద్దరేస్తే లెక్కలేనన్నిసార్లు వెళుతూ వస్తూవుంటాను. నాకు ఆహ్వానాలమీద ఆహ్వానాలు వొస్తూవుంటాయి. వెళ్ళడం, దొరికినమటుకు కొబ్బరికాయలు, బెల్లపువుండలు, గారెలు, కుడుములు వగైరా తెచ్చుకొని తినడం నాకు నిత్యకృత్యం. అంచాత నా ప్రపంచం పూజాగృహాలు, వంటయిండ్లూ, ప్లాట్‌ఫారాలవరకే మితం. నేను యే నాడూ వో గంటసేపు ఆగి బయటి ప్రపంచాన్ని చూడడం, లోకవ్యవహారాలను గమనించడం ఎరగను. ఇంక పదేండ్లకైనా నేను భారతదేశంలో కొంతకాలం స్థిరంగా వుండక తప్పదు. పైగా నాన్నగారు ప్రకృతం భారతదేశస్థితి క్లిష్టంగా వుందన్నారు.

## కృ. వె. నరసింహం

ఇన్ని కారణాలవల్ల వొక్కసారి అక్కడికి వెళ్ళి పరిస్థితులను గమనించి రావాలి అని మనసులో నిశ్చయపరుచుకున్నాను.

ఇంతలో భారతదేశంనుంచి ఆహ్వానం రానేవచ్చింది. చక్కగా వెళ్ళాను. అదృశ్యంగా దిగాను. అదొక తాత్కాలికంగా కట్టిన ప్లాట్‌ఫారం. దానిమీద నలుగు రైదుగురు ఖద్దరుధారులు కూచొని వున్నారు. అందులో వొకాయన నన్ను పిలవడం, చుట్టూ జనసముదాయం వేలకొలది చేరి వుంది. అంతటా రంగురంగుల జండాలు రెపరెపలాడుతున్నాయి, అంతటా ఉత్సాహం చురకలు వేస్తూ వుంది నన్ను ఆహ్వానించిన వ్యక్తి భక్తిపూర్వకంగా నన్నుద్దేశించి రెండు టెంకాయలు బాదేశాడు. కరతాళధ్వనులతో ఉపన్యాసం ఆరంభమైంది.

మామూలుగానైతే కొబ్బరికాయల చిప్పల్ని లంకించుకొని వెంటనే వెనక్కి వచ్చేవాడినే. కాని ఈసారి అలాకాదు. ఏమిచెబుతారో వినాలని తిష్ఠ వేసుకొని కూచున్నా. ఉపన్యాసాలు సుదీర్ఘంగా వున్నాయి. ప్రజలు ఆప్యాయంగావిన్నారు మధ్య మధ్య చినుకులుపడడం జరిగింది కాని ప్రజలు దాన్ని లెక్కచెయ్యలేదు. జయ ధ్వానాలుచేస్తూ సభ ముగియగానే ఎవరిదారిని వారు వెళ్ళారు. దృశ్యంచాలా ఉత్సాహజనకంగా వుంది. ఇహ ఉపన్యాస విషయం కుప్తంగా చెబుతా.

వర్తకుల్లాగావచ్చి ఇంగ్లీషువాళ్ళు మన దేశంలో స్థిరపడ్డారు. దేశాన్ని, ప్రజల్ని నిరసింపజేశారు. వారి నాగరకత, వేషభాషలూ మన కొంప తీశాయి. దేశం గుల్లయిపోయింది. అంచాత తెల్లవారు మన దేశాన్నించి వైదొలగాలి. వాళ్ళవెంట వాళ్ళ నాగరకతా, వేషభాషలూ కాలికి బుద్ధిచెప్పాలి. తిరిగి మన సనాతన పద్ధతుల్లో యిక్కడ నూతన రాజ్యం-స్వరాజ్యం ఏర్పడాలి. కోర్టులు పంచాయితీలుగా మారాలి కాలేజీలు ఆశ్రమాలుగా మారాలి. ఉచిత విద్య సనాతన సంస్కృతీ, ఆచార వ్యవహారాలు అమల్లోకి రావాలి. ఈ బాడుగోల వేషాలు నేలమట్టం కావాలి. మన సంప్రదాయ సిద్ధమైన దుస్తులు వాడుకలోకి రావాలి. లంచాలు, బహుమానాలు, పక్షపాతాలు, కులతత్వాలూ నశించాలి. అంతవరకూ మనం నిద్రపోరాదు. ప్రాణాలకు విశ్రాంతి అంటూ ఉండరాదు—ఇది దాని సారాంశం.

నేను మా లోకం చేరేవరకు దీన్ని గురించే ఆలోచిస్తూ వెళ్ళాను. ఇవన్నీ జరుగుతాయా? జరుగుతే ఎంత బాగుంటుందో కదా! అనిపించింది. భారతీయులు అసమానమైన శౌర్యం కలవారూ, అన్నమాట సాధించి నిలుపుకునేవారూ, అన్న సంగతి నాకు అవగతమే కాబట్టి, ఉపన్యాసాల్లోని విషయాలన్నీ అక్షరశః జరిగి తీరుతాయనే అనిపించింది. తినబోతూ కూరలరుచి అడగడం ఎందుకు? అన్న విధంగా ఎటూ నేను భారతదేశం వెళ్ళడానికీ, కొన్నేళ్ళుండడానికి నిశ్చయమైంది కాబట్టి చూడనే చూస్తానుగా! అని సరిపెట్టుకున్నాను.

పదేళ్ళూ గిర్రున తిరిగిపొయ్యాయి. 1947 కూడా రానూ వొచ్చింది, పోనూ పోయింది. మరొక సంవత్సరం ఆగి, మా నాన్నగారితో నాకు చేసిన వాగ్దానాన్ని పునః జ్ఞాపకం చేశాను. "అలాగే" అంటూ లేచాడు మా నాన్న. నేను ఆయనవెంట నడిచాను. పర లోకం పొలిమేర దాటేసరికి మా నాన్న వొక మామూలు మనిషిగాను, నేనొక

# ★ గుడ్ బై ★

పన్నెండేళ్ళ వుట్టువాడుగాను మారి పోయ్యాం. ఆకారమంతా మారిందికాని నా సుదీర్ఘమగు తొండం అట్టే తగ్గినా, చాలా వరకు పొడుగానే ఉండిపోయింది. అంచాత తర్వాత బళ్ళో పిల్లవాళ్ళు నాకు ముక్కు మామ అని పేరుపెట్టి ఎగతాళి చేయడం జరిగింది.

భారతదేశంలో ఎక్కడ చూచినా ఉత్సాహం నిండి వున్నట్టుగా తోచింది. ప్రజల్లో కళాకాంతులు వచ్చాయి. పాత జండాలస్థానే కొత్త జండాలు రెప రెప లాడుతున్నాయి. ఇలా చూస్తూ చూస్తూనే మేం ఒక సామాన్యమైన పట్నంలో ప్రవేశించాం. మా నాన్న పెద్ద బజార్లవెంట ఒక్కొక్క హోటలునే పరిశీలిస్తూ నడుస్తున్నాడు. శుచీ, రుచీ గమనించాలని మా తండ్రిగారి ఆశయం. దక్షిణ ధ్రువంలో ఉత్తర ధ్రువాన్ని వెదకడంచూస్తే నాకు నవ్వొచ్చింది. అన్నీ నాకు పరిచితమైనవే. కాబట్టి "నాన్నా అలా పెట్టుకుంటే జరగదు. ఇదో మహా ప్రవాహం. అంటించి వేసిన బల్లలమీద భోజనం. బల్లలమీది రాళ్లని తుడవడమేగాని సాధారణంగాకడగడమంటూ ఉండదు. అందరి ఆకుల్లో నూటికి తొంభైవంతులు తాకిస్తూనే వొడ్డిస్తుంటారు. యజ్ఞాల్లో ఎంగిలీ, పితృకార్యాల్లో అంట్లూ దోషం లేనట్టే, యీ సూత్రాల్లో కూడా కొన్ని మినహాయింపులుంటాయి. ఈ నాటి శౌచగ్రంథాలుకూడా ఒకరి ఎంగిలి మరొకరు తినడం నిషేధిస్తాయి. దానివల్ల రోగాలు వ్యాపిస్తాయంటాయి.

కాని యిలాంటి చోట్ల అలాంటివి గమనార్హంకాదు." అన్నాను. మానాన్న నావైపు అదో విధంగా చూచి "సరేపద" అని ఒక హోటల్లో దూరాడు. పై సైను బోర్డు మీద యే విషయమూ స్పష్టంగా లేదు. లోపల చూద్దుంగదా చాలా కులాలవాళ్లూ ఆప్యాయంగా భుజాలు భుజాలు కలిపి కూచోని లొట్టలువేస్తూ భోంచేస్తున్నారు. సాయిబులు వొడ్డిస్తున్నారు. పదార్థాలు చూస్తే వొళ్లు రగుల్తుంది. ఇలా భేదమనేది లేకుండా కూచోని తినడం నాకు సంతోషం కలిగించింది కాని పదార్థాలను కళ్ళకూడా చూళ్ళేకపొయ్యాయి. అందులో నేను ఆరితేరిన శాకాహారినైతిని! ఏమనుకున్నాడో మానాన్న, గిఱ్ఱున వెనక్కితిరిగాడు. నేను తోకంట నారాయణ!

మరో శాకాహారహోటలు మానాన్నకి నచ్చినట్లుంది. ప్రొప్రయిటరు ఆరేబియన్ సిద్దీలాగా ఉన్నాడు కాని విభూతి పెండెకట్లతో కాస్త శుచిగా - అంటే స్నానం చేసే వాడిలా కనపడ్డాడు. మా నాన్న ఆయనతో కొంత బహిరంగంగా మరికొంత రహస్యంగా మాట్లాడి ఆయనకు నన్ను ఒప్పజెప్పాడు. "కాస్త జాగ్రతగావుండు" అని మాత్రం నన్ను మందలించి రొండువందల రూపాయలను ఆయనకిచ్చి వెంటనే తుఱ్ఱుమన్నాడు. ప్రొప్రయిటరు రెండో అంతస్తులో నాకొగది చూపించి ఈగది నీది. వేకువ స్నానంచేసి, భోంచేస్తుండు. రేపే బళ్ళో చేరుస్తా. అన్ని సౌకర్యాలూ వున్నాయి. చేతికేమైనా డబ్బుకావలిస్తే నన్నడుగుతుండు" అని వెళ్ళిపొయ్యాడు పొట్టకదిలించుకుంటూ.

గది బాగానేవుంది ఒకమంచం, పరుపు, కుర్చీ, టేబిలు, లైటు. విద్యార్థికింతకంటె యేంకావాలి? కాని యేదో కంపు ముక్కులు పగిలేట్టుగా వేస్తూంది. దాన్నిగురించి "యే"మని అడిగితే, "అది ఫినాయిల్, డి. డీ. టీ వగైరాల మిశ్రమం. ఇంకా, నానారకం కలిశాయి. వాటివల్ల ఆరోగ్యభంగం వుండదు. విధవ నల్లులకోసం, దోమలకోసం వీటిని ప్రయోగించాం. నాలుగురోజులు అలవాటైతే అదే బాగుంటుంది" అని జవాబు.

మరునాటోజే నేను హైస్కూల్లో ఫస్టుఫారంలో చేరాను. హోటలు ప్రొప్రయిటరే గార్డియన్‌గా తయారయ్యాడు. నాపేరు 'యస్. వి. నాయక్'గా మారింది. కులం ప్రశ్నవొచ్చింది. హెడ్‌మాష్టర్ "నీ కులం ఏమిటి?" అని అడిగాడు. ఏంచెప్పాలి? అనే అనుమానం నాకువచ్చింది. అయినా ఇంకా భారతదేశంలో కులమేమిటి? మత కుల తత్వాలు మాసిపోవాలిగా! అనుకొని అయినా చూద్దామని.

"కులంతో పనేముందండీ. స్వరాజ్యం వొచ్చిందిగా!" అన్నాను. దానికి ఆయన నన్ను ఎగాదిగా చూచి "కరక్కాయంత లేవ్, లెస్సగా కస్సాలు కొడతావే! మన ప్రాంతానికి ఆ తత్వం ఇంకా కొన్ని సంవత్సరాల వరకూ అన్వయించదు. తెలిసిందా?" అన్నాడు. పక్కనున్న గుమాస్తా నాతో "నీవు చదివి పెద్దవాడవై ఉద్యోగంచేసి, ప్రమోషన్లు తీసుకొని, పెన్షన్ తీసుకునేవరకూ యీ కులతత్వం అడుగడుగునా అడ్డంవొస్తూనే వుంటుంది. బతికుంటే ఆ తర్వాత ఉండదు, బతక్కుంటే అసలే వుండదు" అని వొక్క బిగిని అనేశాడు. దానికి నేను "మా గార్డియన్ని అడగండి. ఆయనే ఏదోవొకటి చెబుతాడు" అన్నాను. "అదిగావోయ్ పిచ్చినాయనా! జీతం నాతం లేకుండా వుండే కులం చూసుకొని వేసుకుంటే, తర తరాల వరకూ లాభిస్తుంది. అంతమాత్రంలో పొయ్యేదేముంది? అందుకనే యింతగా చెప్పడం" అన్నాడాయన.

నేను వినిపించుకోకుండానే వొచ్చేశాను తర్వాత మా హోటల్ ప్రొప్రయిటర్ ఏం రాశారో నాకు తెలీదు. నా చదువు ఆరంభమైంది. కాని నాకో చిక్కువొచ్చిపడ్డది. నాకు ముక్కు పొడుగ్గావుందని యిదివరకే చెప్పాను. ఎంతరిపేరుచేసినా వస్తుతత్వమూ మనిషితత్వమూ మారనట్టు నా పొట్టకూడా పెద్దదిగానే వుండిపోయింది అయితే దానికో వైరాగి చిట్కా లభించింది. అదే అమెరికన్ జాకెట్. అది తొడుక్కుంటే లంగా




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్యనుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేది లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

లాగా- లొడుగు లొడుగ్గా వూగిసలాడుతూ అస్థి చర్మగత నూతన సభ్యతామయ కంకాళం మొదలు కూష్మాండోదరం వరకూ నాకే ఆకారాన్ని కల్పిస్తుంది. తస్సగొయ్య, దాన్ని కనిపెట్టినోడి కియ్యొచ్చు అచ్చర నచ్చలు. దాంతో పొట్టపీసు వొదిలిపోయింది. మిగిలింది జుట్టు. అది నా ప్రాణం తీసిందనుకోండి. పిల్లలందరి చేతులూ, చూపులూ నా జుట్టుమీదనే వుండిపొయ్యాయి. తరగతిలో సగానికి పైగా హిందూ బాలురున్నారు. వాండ్లైనా సానుభూతి చూపలేదు. పైపెచ్చు మిగత వాండ్లకంటే మరీ నన్ను లేవిడి వేపడం మొదలుపెట్టారు. చదవకున్నా, ఫెయిలయినా, అబద్ధాలాడినా, అత్యాచారాలు చేసినా నోరెత్తేవాడు లేడు హిందూదేశంలో పుట్టి పెరిగిన హిందూ పిల్లకాయలకే యింత లోగాలం నా జుట్టు చూడంగానే ఎందుకు రావాలి? హిందూసమాజం స్వరాజ్యం వచ్చినతర్వాత గూడా యింత లోతగా వుండడం నాకు ఆశ్చర్యమూ, దుఃఖమూ కలిగించింది. ఈ లోపం కుఱ్ఱవాళ్ళల్లోనే కాదు ఉపాధ్యాయుల్లోగూడా కనపడిది వీళ్ళంతా యే పాశ్చాత్య దేశాల్లోనో వుట్టివచ్చారా అని అనిపించింది. కొన్నాళ్ళు చూచాను. మెల్లిగా వొకొక్కణ్ణి దగ్గరికి రానిచ్చి షేక్ హ్యాండ్ ప్రారంభించాను. గట్టిగా పిడికిటితో అదిమితే విలవిల తన్నుకోవడమే గాని గట్టిగా నిలవగలమనిషి కనపళ్ళేదు. అంత బలహీనానికి పై చాకచక్యం అంతగా వుంటుంది కాబోలు!

నా చేతిరుచి తగిలినవాడు మాత్రం నా వూసెత్తడం మానేశాడు. ఈ విధంగా నెలలూ, సంవత్సరాలూ గడిచిపోతున్నాయి. ప్రతి సంవత్సరమూ పాసౌతూనే వొచ్చాను. పాసుకావడంలో శ్రమయేమీ అనిపించలేదు. పైగా ఫైల్ కావాలంటేనే గట్టిప్రయత్నం చెయ్యాలసి వొస్తుందేమో అనిపించింది. ప్రతి ఎండాకాలంలో వెళ్ళి మా నాన్నను, అన్ననూ, సోదరులనూ చూచివస్తూ వుండేవాణ్ణి ఇక్కడ చదువు నేను చదవవలసినంతగా లేనందువల్ల, దేశ పరిస్థితులను గమనించడంలో నాకు బాగా కాలక్షేపం జరుగుతూ వచ్చింది పోట్లాయనకు యేటేటా సహస్రం ముడుతూ వొచ్చింది. కాబట్టి ఆ ప్రమేయంలో కూడా నిశ్చింతే.

ఈలోగా దేశంలో ఎన్నో శుభాలూ, అశుభాలూ జరిగినై. ఎన్నో కష్టాలూ-సుఖాలు గడిచిపోయినై. మొత్తంమీద దేశ వ్యవస్థ చాలావరకు కుదటపడ్డట్టే. కొద్దికాలంలోనే దేశంలో ఎన్నో కార్ఖానాలూ, ఎన్నో నీటివసతులూ వృద్ధిపొందాయి. కాని, ఫలనాడి నానాటికి మందగించి పోతూంది. జనసంఖ్య పెరగడం దీనికి కారణమంటారు. పోతుగడ్డలో జనసంఖ్య ఎంత వృద్ధైతే అంత మంచిదేగా! ఇంక రాజకీయ రంగంలో చెప్పాలంటే ఆంతరిక వ్యవహారాలు ఎలాగున్నా, బాహ్యప్రపంచంలో భారతదేశానికి మంచిపేరు వచ్చింది. ప్రజలకి పాలకులతో సాన్నిహిత్యం ఎక్కువైంది. ఉద్యోగస్తుల్లో బంధుప్రేమా, కులతత్వాల్లో పట్టుదలా సంతోషించతగినంత అభివృద్ధిలో వున్నాయి. రాజబాటలు చుట్టు, కాబట్టి సన్నిహితమైన దొడ్డిదార్లే లాభాలకూ, సౌకర్యాలకూ అనుకూలంగా వున్నాయి. పరీక్షల్లో పాసులు దిక్కు లేనంతగా పెరిగిపోతున్నాయి. కాంగ్రెసంటే కల్లోగూడా సహించనివారంతా మంత్రం వేసినట్టు రొండేసి ఖద్దరు చొక్కాలతో గౌరవాన్ని పొగుజేసుకుంటున్నారు.

అమెరికా విద్యావిధానం, జర్మనీ విజ్ఞానాభివృద్ధి, రష్యా సమానత్వం, ఆంగ్ల పరిపాలనావిధానం వొక్కసారి వొచ్చి పడేసరికి నిరక్షరాస్యులు ఉక్కిరిబిక్కిరై పోతున్నారు. ఇహ మత సామరస్యం చూద్దాం. అమెరికా మొదలయిన మనం అనుకునే మహానాగరక దేశాలలోకూడా ఇంకా మతవిషయపు పీడ వొదల్లేదు. కాని భారతంలో హిందూమతం పీడ దాదాపుగా వొదిలిపోయిందనే చెప్పవొచ్చు. కొంత మంది సంకుచిత స్వభావంకలవారు హిందూదేశంలోనే హిందూమతానికి ముప్పు వొచ్చిందని గోల పెడుతున్నారు." ఇతర మతాలవారు కట్టువిడిచి తమ తమ మతప్రచారం చేసుకుంటున్నారు. హిందువు డెవడైనా నోరెత్తి మతాన్ని గురించి మాట్లాడితే అపరాధమూ, శాంతిభంగమూ అవుతున్నది." అంటూ వాపోతున్నారు. కాని వారు తత్వం తెలిసుంటే అటా గాభరాపడరు. "గజం మిథ్య పలాయనం మిథ్య" అన్నట్టుగా, ఉంటేకదా పొయ్యేది? హిందూమతం హిందువుల రొమ్ముకలకి పట్టిపోయింది. కాబట్టి అది పైకి కనబడవలసిన అవసరం లేదూ, దాన్ని గురించి ప్రచారం చేయవలసింది అంతకు మొదలే లేదు. అది అంతర్వాహిని అవడంవల్లనే దాని బయటి చిహ్నాలన్నీ అంతరించిపోతున్నాయి. ఇతరులు తమవని ప్రచారం చేసుకునే సర్వ విషయాలూ హిందూ మతాంతర్భాగాలేనని మన పెద్దలకు తెలుసు. అంచేత దాన్ని గురించిన ప్రచారం అనవసరమే కాక అపరాధంకూడా. అందుకనే పెద్దలు ఆ విషయంలో తూష్ణీంభావం వహించారు. వొట్టి తేలిక కాదు. అందరూ టర్కీ టోపీలు పెట్టుకున్నా, క్రాసులు కట్టుకున్నా, కవచ


# తరచుగా మూత్రం వెలువడుచున్నదా?

చక్కెరతోగాని లేక చక్కెర లేకుండాగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలిప్రమాదకరమైన చిహ్నము శరీరాన్ని గుల్లచేయడమే కాకుండా యీ వ్యాధి. తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రదమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి. చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి. నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు, నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును

"వీనస్‌ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేల మంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. మూత్రములో పంచదార, పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము. 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును ధర 50 మాత్రల సీసా రు. 6-75 ప్యాకింగు పోస్టేజి ఉచితము

లభించు స్థలము:

Venus Research Laboratory (A. P. W.)

P. O. Box No 587, Calcutta.






# నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ వగైరా హరించి. బలము రక్తవృద్ధికల్గించును 20 తు. డబ్బీ రు 3-4-0. పోస్టేజి రు.1-1-0.

పి. వి. ఏ అండ్ కంపెనీ ఆయుర్వేద వమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.



## వికార వేషము—
## కొంటెతనమా లేక అశ్రద్ధ ఫలితమా?

దుస్తులను కొనునప్పుడు 'సాన్ఫొరైజ్‌డ్' ('Sanforized') గురుతును తప్ప కుండా గమనిస్తే అతను ఎంతో డబ్బు పొదుపు చేసుకొని ఉండేవాడు మరియు చికాకులకు గురి కాకుండా కూడ ఉండేవాడు. 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడు మార్కు గల దుస్తులు ఎన్నో సార్లు ఉతికినాకూడ క్రుంగకుండా ఉంటాయి.

### లేబిలు మీద ఈ గుర్తు 'SANFORIZED' REGD TD MK ఉన్నదా అని గమనించండి

**అలా చేస్తే మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ క్రుంగవు!**

రిజిస్టరు చేయబడిన 'సాన్ఫొరైజ్‌డ్' అనే ట్రేడు మార్కునకు అధికారులైన క్లూయట్, పీబోడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లు క్రుంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడు మార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు: 'సాన్ఫొరైజ్‌డ్' సర్వీస్, 95, మెరీన్ డ్రైవ్, బొంబాయి 2

ACP. 4366


# గుడ్ బై

ఖడ్గాలు ధరించినా వారికి వోకటే.

నేను ఎంత చెడ్డా విద్యార్థిని, ఇవన్నీ నాకు ప్రస్తుతాలుకావు. అయినా ఎందుకు చెబుతున్నానంటే నేను కైలాసానికి వెళ్ళి పోతున్నాను. మళ్ళీ-మళ్ళీ మీతో మాట్లాడ్డానికి నాకు పురసత్తూవుండదు. చదువూ, సంధ్యా మానుకొని తిరిగి ఇప్పుడే వెళ్ళిపోవడం ఎందుకని మీరు నన్నడుగుతారు. దానికి బలవత్తరమైన కారణం ఉంది. నేను ఈ మధ్యనే స్కూలుఫయినల్ ప్యాస య్యాను. మాంచి మార్కులు వొచ్చాయి. నా సహాధ్యాయుల్లో ఈ జన్మలో పాసుకారనుకున్న కొందరికి కూడా నాకు కాస్త కుడీ ఎడమగా వొచ్చాయి. ఆశ్చర్యం. నాకు హిందిలో "౦" వారానికి ఆరేసు గంటలు చదివే యింగ్లీషులో నేఅస్తూ-బిస్తుగావుంటే, ముష్టి రెండుగంటల్లో హిందీ యే మెచ్చి చస్తుంది? అదిగాక, కిందితరగతుల్లో మొదట్నుంచీ హిందీలో సున్నాలొచ్చినా తోసేస్తున్నారాయె. పిల్లలు ఎందుకని చదవడం? మీరే చెప్పండి!

ఇంతకీ అసలు సంగతి మరిచిపోతున్నాను. నేను సర్టిఫికేటు చంకనపెట్టుకొని కాలేజీలో చేరుదామని పట్నానికెళ్ళాను. అహో! కాలేజీ ప్రవేశానికి యేమి తొక్కిడి! అన్నీ చల్లాడాలూ, యిన్‌షర్టులు. అందర్లో నేనొక్కణ్ణే వెక్కిరించినట్టు దిషిపిషతలా వుండిపొయ్యా. నిన్న యేమీ లేనివాళ్ళకి తెల్లవారేసరికి యీ దుస్తులు ఎలాగొచ్చాయి? అంటూ తెరిచిననోరు ముయ్యకుండా చూడసాగాను. ఇద్దరు ముగ్గురితో మాటాడితే "భాషలో పసలేకున్నా వేషంలో నేనోయ్ వుండే పసంతానూ." అని వొకడన్నాడు. తిన్నా తినకున్నా ఎవరడుగుతారు? ఇంతకంటె నేడుమనభారతంలో తరుణోపాయం లేదు. ఈ వేషమే లేకుండా కాలేజీ గడప దాటితే, కాలు బట్టి యీడిచేస్తారు" అన్నాడు మరొకడు "ఇన్‌షర్టుకు ట్రౌజరు కును, ఇన్‌దిస్ దునియాలో— అ— ఆ — ఆసు చెబుతా" అని ఆపేశాడు ఇంకొకడు.

ఇంతవరకూ అమెరికన్ జాకట్టు నా మర్యాద రక్షించింది ఇన్‌షర్టుతో నాబడాలం బయటపడుతుంది వొస్తేనే హాస్యాస్పదుణ్ణి కావాలసొస్తుంది పైగా యీ కొయ్యలాంటి ట్రౌజరుతో ఒకటా ఇబ్బందులు? ముఖ్యంగా మా నాన్నకు తెలిస్తే వూరుకోడు. కాబట్టి యింగ్లీషు వొచ్చినమటుకు చాలునని తృప్తిపడి కైలాసానికి వెళ్ళిపోతున్నాను. నన్ను మరిచిపోకండి. గుడ్ బై..... సిద్ధి. వి. నాయక్." ★